www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# బిసి కళాకారులు తరలిరావాలి

## తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న

**జనగామ,జులై 27 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**

ఈనెల 28న హైదరాబాద్ జరుగుతున్న బిసి కళాకారుల ఆత్మీయ కలయికకు జనగామ నుండి బిసి కళాకారులు తరలిరావాలని ఓయు జెఎసి చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న అన్నారు. ఆదివారం జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజన్న మాట్లాడుతూ బిసి కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రస్థాయి ఆత్మీయ కలయిక ఎర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. సోమవారం హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పలు విషయాలపై నిర్ణయాలు, భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని, అలాగే రాష్ట్ర కమిటి ఎన్నిక జరుగుతుందని అన్నారు. జనగామ జిల్లా నుండి బిసి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దరువు అంజన్న కోరారు. ఈ సమావేశం



లో కళాకారులు మోహన్ బైరాగి, వి.వెంకటాచారి, జి.కృష్ణ, అయిలా సొమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్, లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమం

**తొలిఅడుగు జులై 27 కల్వకుర్తి నియోజకవర్గం (పంజుగుల ):**




కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ పంచాయతీ పరిధిలో మండల పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న శ్రీమతి అర్థం ఉమాదేవి తన ఉపాధ్యాయ వృత్తి నుండి పంజుగుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా కల్వకుర్తిలోని పద్మశాలి భవన్లో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్ మాట్లాడుతూ ఉమాదేవి టీచర్ పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం కోసం పాఠశాలలో అహర్నిశలు శ్రమించేదని ఒక మంచి ఉపాధ్యాయురాలని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు తోటి ఉపాధ్యాయలు తోటి ఉద్యోగస్తురాలిని కోల్పోతున్నామని, ఉద్యోగ జీవితంలో ఉద్యోగ విరమణ ఒక భాగమేనని తను తన కుటుంబం సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో, ఎంఈఓ ,కాంప్లెక్స్ హెచ్ఎం, అమ్మ ఆదర్శ కమిటీ ,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం గర్వించదగ్గ సేవలు చేసిన కలాం

**అబ్దుల్ కలాం చిత్రం వేసిన రామకోటి రామరాజు**






అబ్దుల్ కలం 10వ వర్ధంతిని పురస్కరించుకొని సబ్బుబిళ్ల మీద అద్భుతంగా అబ్దుల్ కలాం చిత్రాన్ని చిత్రించి ఘన నివాళి అర్పించారు గజ్వేల్ కు చెందిన కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావి తరాలకు ఆదర్శప్రాయం అన్నారు. పేపర్ భాయ్ గా కుటుంబానికి ఆసరగా నిలిచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. ఆయనో భారతరత్న... ఆవనో రాష్ట్రపతి... ఆయనో రచయిత. ఖురాన్ అంటే అభిమానం. భగవద్గీత అంటే మమకారం. మహోన్నతమైన మానవతావాది. భారత్ అణ్వస్త్ర పితామహునిగా పేరు గాంచిన కలాంకు మా సలాం అని అయన సేవలను కొనియాడారు. మన జననం ఓ సాధారణమైనదే కావొచ్చు కానీ మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండలని అయన మాటలు మరవొద్దన్నారు.

# “యువతకు స్ఫూర్తిదాయకం” మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆదర్శ జీవితం

**దేశం పట్ల కలాం అంకితభావం బలమైన భారత నిర్మాణంలో ఉపయుక్తంగా మారింది**

**అత్యున్నత పదవి అలంకరించినప్పటికీ సాధారణ జీవితం గడిపిన మిస్సైల్ మెన్**

**గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ దేశానికి అందించిన సేవలకు గుర్తుగా అబ్దుల్ కలాం ను బారతరత్న బిరుదు ప్రధానం చేసినట్లు గుర్తు చేశారు. మిస్సైల్ మ్యాన్ గా పేరు పొందిన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం గొప్ప శాస్త్రవేత్త కాగా, ఆయన అందించిన అద్భుత ఫలితాలు దేశ అభ్యున్నతిలో కీలకమని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన ఆయన వివిధ క్షిపణుల ప్రయోగంలో కీలక భూమిక పోషించినట్లు చెప్పారు. దేశ అత్యున్నత పదవిని అలంకరించినప్పటికీ సాధారణ జీవితం గడిపిన అబ్దుల్ కలాం సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశం పట్ల ఆయనకు ఉన్న అంకితభావం బలమైన దేశ నిర్మాణంలో ఉపయుక్తమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్కరాములు గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, నక్కరేగొండ గౌడ్, జహీర్, అజ్గర్, తలకొక్కుల ప్రేమ్ కుమార్, మల్లారెడ్డి, సురేష్, ఇక్బాల్, కొండల్ రెడ్డి, వహిద్, జహంగీర్, చెప్యాల శేఖర్, నంధకిషోర్, ఉపెందర్, డప్పు గణేష్, బైరం రమేష్, సమీర్, అప్రోజ్, శ్రావణ్, కన్నాయాదవ్, నరేష్ గౌడ్, ఖాజపాష, హసన్ పాష తదితరులు పాల్గొన్నారు.

# కొలుగురు గ్రామంలో శివాజీ విగ్రహానికి భూమి పూజ

గజ్వేల్ మండలం కొలువురు గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం కొలుగురు గ్రామ హైందవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చత్రపతి శివాజీ మహారాజ్ హిందువులు ఆరాధ్య దైవంగా భావించే మహానీయుడు అలాంటి గొప్ప దేవుడి విగ్రహం గ్రామ గ్రామాన తప్పనిసరిగా ఉండాల్సిందేనని కొలువురు గ్రామంలో కూడా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం తప్పనిసరిగా ఉండాలని గ్రామ ప్రజలందరూ మరియు రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాజకీయ నాయకుల గ్రామ పెద్దల అందరి సమక్షంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి బిజెపి నాయకులు బండారు మహేష్ మాజీ ఉపసర్పంచ్ గొల్ల స్వామి మల్లం సురేందర్ కొండల్ రెడ్డి నాగరాజుగౌడ్ పురం ఆంజనేయులు గొడుగు రవి కురుమ అశోక్ దాకని రాములు పురం ఆంజనేయులు పురం కరుణాకర్ అనిల్ బజరంగ్ దళ్ గొడుగు నరసింహులు మరియు గ్రామ పెద్దలు యువకులు నాయకులు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## రేపు జరిగే కామ్రేడ్ ఏసి రెడ్డి నరసింహారెడ్డి 34 వ వర్ధంతి సభను జయప్రదంచేయండి

**జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి**

**జనగామ,జులై 27 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



జనగామ సిపిఎం ఉద్యమ నిర్మాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ ఎ.సి రెడ్డి నరసింహారెడ్డి 34వ వర్ధంతి సభ జనగామ లోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరుగుతుంది ఈ సభను జయప్రదం చేయాలని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఏసి రెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జనగామ ఆలేరు ప్రాంతాల్లో ముఖ్యమైన భూమిక పోషించడమే కాకుండా ఈ ప్రాంతంలో పీడనకు గురవుతున్న ప్రజలకు రక్షణ ఉండి భూస్వాముల భూములు పేదలకు పంచి ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు కామ్రేడ్ ఎ.ఎన్ అని అన్నారు . జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఈ ప్రాంత జనగామ ప్రాంత అభివృద్ధికి నిస్వార్ధంగా సేవలందించిన ఎ.సి రెడ్డి రేపు సాయిరాం కన్వెన్షన్ హాల్లో జులై 28 జరుగుతున్న సభకు జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పార్టీ సభ్యులు నాయకులు ఏసి రెడ్డి అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరటం జరిగింది ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు నెహ్రూ పార్క్ నుండి ఉదయం 11:00 గంటలకు ర్యాలీ ప్రారంభమై హైదరాబాద్ రోడ్డులోని సాయిరాం కన్వెన్షన్ హాల్ కు వస్తుంది 12:00 గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుంది కావున ప్రజలందరూ పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు

## అమ్మవారికి నిమ్మకాయల మాల.



**జనగామ,జులై 27 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**

శ్రావణమాసం మొదటి ఆదివారం సందర్భంగా, శ్రీ ఉప్పలమ్మ తల్లి అమ్మవారికి 1100 నిమ్మకాయల మాలతో అలంకరణ చేయడం జరిగింది. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించిన అయ్యగారు పవన్ శర్మ. భక్తులు మహంకాళి హరిచంద్ర గుప్తా, వినయ్, రాజు, శ్రీకాంత్, కిరణ్. రాణి, హైమా పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా జనగామలో సేవా కార్యక్రమం



**జనగామ,జులై 27 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**

ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలోని అతిథి గురుకుల అనాధ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ పుట్టినరోజును చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. వారికి అన్నదానం చేయడం మనసుకు ఎంతో తృప్తినిచ్చింది అని తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, నరేంద్ర పవన్ కర్రె రాజశేఖర్ జోగు ఉదయ్, రోహిత్, రావణ్ రాజ్ , నామాల సిద్ధులు గౌడ్, మను, అంబాల శివ, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలోని అన్ని గ్రామాల కేజీవిల్ ట్రాక్టర్ ఓనర్లకు మరియు డ్రైవర్లకు పోలీసు వారి విజ్ఞప్తి

**జనగామ,జులై 27 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



జనగామ జిల్లాలోని చాలా గ్రామాలలో రైతులు తమ యొక్క భూమిని సాగు చేసుకోవడానికి గాను కేజీవీల్ ట్రాక్టర్ ను ఉపయోగించడం జరుగుతుంది కానీ కొంతమంది రైతులు మరియు ట్రాక్టర్ ఓనర్లు ,డ్రైవర్లు ట్రాక్టరుకు కేజీవీల్ వేసుకొని డాంబర్ రోడ్డు మీద మరియు సిసి రోడ్డు మార్గాలలో ప్రయాణించడం వలన రోడ్డు పాడై ప్రజాధనం దుర్వినియోగం అవడమే కాకుండా ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం కలదు. కావున కేజీ వీలు వాహనదారులు తమ ట్రాక్టర్ను మెయిన్ రోడ్డు పైన కేజీ వీల్ వేసుకొని నడపరాదు , అలా ఎవరైనా కేజీ వీల్ వేసుకొని వాహనాన్ని నడిపి రోడ్డు డ్యామేజ్ చేసిన, ప్రభుత్వ ధనానికి నష్టం కలిగించిన వారిపైన చట్టరీత్యా చర్య తీసుకో బడును.

